
# తోట రామకృష్ణను కలిసిన సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు

**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 20:** ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులుగా పెద్దేవం గ్రామానికి చెందిన తోట రామకృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియచేసిన వేగేశ్వరపురం గ్రామ సర్పంచ్, తాళ్లపూడి మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి పరశురామారావు. వైఎస్సార్సీపీ వేగేశ్వరపురం గ్రామ కమిటీ అధ్యక్షులు భగవాన్. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.






# పోలీస్ నిఘా నేత్రాలు మధ్య పలు గ్రామాలలో గ్రామ దేవతల జాతరలు.





**గోకవరం పెన్ పవర్ మార్చి 20 :--** ఉగాది తెలుగు సంవత్సరాది సందర్భంగా ఆయా గ్రామాల గ్రామ దేవతల జాతరలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఎప్పుడూ లేనంత విధంగా పోలీస్ నిఘా నేత్రాల మధ్య చిన్న చిన్న అవాంతరాలు కూడా జరగకుండా గోకవరం ఎస్ ఐ నాగ పవన్ కుమార్ ఆలయ కమిటీ సిబ్బందికి ఎప్పటికప్పుడు పలు సూచనలు ఇస్తూ పోలీస్ డేగ కన్ను నిరంతరం పర్యవేక్షిస్తుంది. గత నెలలో గోకవరం మండలం తంటికొండ గ్రామంలో ఒక జాతరలో అశ్లీల నృత్యాలు జరిగిన నేపథ్యంలో అప్పటినుండి ప్రతి గ్రామపైనా నిఘానేత్రం 24 గంటలు పర్యవేక్షణ జరుగుతూనే ఉంది ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణలో గోకవరం పోలీసులు తలమునకలై అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు అనడంలో సందేహం లేదు, కొత్తపల్లిలోని నూకాలమ్మ తల్లి జాతర గోకవరంలోని గ్రామదేవత గుబ్బాలమ్మ తల్లి జాతర మండలంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇవేకాక చిన్న కొన్ని గ్రామాలలో చిన్న జాతరలు జరిగిన ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు గాని ఇంకోటి గాని ఇంకోటి గాని ఎక్కడ జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు అయితే ఈ జాతరలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహించక పోవడం కూడా ఒకంత పోలీసులు ఊపిరి పీల్చుకుంటున్నట్లే అనుకోవచ్చు ఎప్పుడూ లేని విధంగా లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయడంలో గోకవరం పోలీసులు పగడ్బందీగా అడుగులు వేస్తూ ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణలో కొనసాగిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదని పలువురు అంటున్నారు.

## వెండర్ గుడ్లు సరఫరా చేయకపోవడంతో విద్యార్థులకు గుడ్లు పెట్టలేదు

**వై రామవరం, పెన్ పవర్,మార్చి 20 :** వెండర్ సకాలంలో గుడ్లు సరఫరా చేయకపోవడంతో దాలిపాడు గాలిపాడు ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్లు పెట్టలేదని వై రామవరం ఎంఈఓ 2 ఎం. జోగేశ్వరరావు తెలియజేశారు.

ఈనెల 20వ తేదీన మధ్యాహ్న భోజన పథకంలో గుడ్డు లేని బువ్వ అనే శీర్షిక నా పెన్ పవర్ దినపత్రికలో వెలువడిన కథనంపై ఎంఈఓ 2 స్పందించారు. కోడిగుడ్ల వెండర్ సకాలంలో గుడ్లు సరఫరా చేయకపోవడంతో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు గుడ్లు పెట్టలేదని అన్నారు. సోమవారం ఈ సమస్యను పరిష్కారం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్



# జక్కంపూడి వ్యాఖ్యలు నిజమేనా..

- టిడిపి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి పై విమర్శలు వచ్చినా నోరు మెదపలేదు..
- నాయకుల్లో కార్యకర్తల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి..
- మంటగలిసిన రాజనగరం టీడీపీ సంప్రదాయాలు: పండుగల్లేవు..
- పలకరింపుల్లేవు క్యాడర్‌లో పెల్లుబుకుతున్న ఆవేదన..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 20:** ఇటీవలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి తనయులు తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిపై విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ కనీసం దీనిపై స్పందన లేదు. కొంతమంది తెలుగు తమ్ముళ్లు నాయకులు ఇది నిజమేమోనని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో మాత్రం పండుగ ఉత్సాహం మచ్చుకైనా కనిపించడం లేదు. గతంలో ఏ చిన్న సందర్భం వచ్చినా పండుగలా జరుపుకునే పార్టీ శ్రేణులు, ఇప్పుడు తమ ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంప్రదాయాలకు తిలోదకాలు

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేక సంప్రదాయం ఉండేది. ఇంగ్లీష్ నూతన సంవత్సరం లేదా తెలుగు వారి ఉగాది పండుగ వచ్చినా, అప్పటి ఎమ్మెల్యేలు లేదా ఇన్‌చార్జిలు కార్యకర్తలతో కలిసి వేడుకలు జరుపుకునేవారు. కానీ ప్రస్తుత ఇన్‌చార్జి పండుగ వేడుకలను గాలికి వదిలేశారని పార్టీ సీనియర్ నాయకులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. "కార్యకర్తలను కలుపుకుని పోయే నాథుడే కరువయ్యారు" అని వారు వాపోతున్నారు.

పి ఏ ల రాజ్యమేనా?

కార్యకర్తల అసంతృప్తికి మరో ప్రధాన కారణం 'పిఏ వ్యవస్థ'. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య వస్తే ఇన్‌చార్జిని కలవడం గగనమైపోతోందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఇన్‌చార్జిని కలవాలన్నా, ఏ చిన్న పని కావాలన్నా ముందుగా ఆయన పిఏని కలిసి అనుమతి తీసుకోవాల్సి రావడంపై క్యాడర్ మండిపడుతోంది. "పార్టీ కోసం రక్తం చిందించిన మాకు, పిఏల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఎందుకు?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

ఎమ్మెల్యే వద్ద చిన్నచూపు?

మరోవైపు, ఎమ్మెల్యేను కలవడానికి వెళ్లిన టీడీపీ నాయకులకు కూడా చేదు అనుభవాలే ఎదురవుతున్నట్లు సమాచారం. "మీరు టీడీపీ నాయకులే కదా" అన్నట్లుగా ఎమ్మెల్యేలు చిన్నచూపు చూస్తున్నారని, దీనివల్ల కూటమి ప్రభుత్వంలో తమకు గుర్తింపు లేకుండా పోతోందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి పోరాడిన తమకు, అధికారం వచ్చాక కూడా ఇదే పరిస్థితి ఎదురవ్వడంపై అధిష్టానం దృష్టి సారించాలని కోరుతున్నారు.

పార్టీ భవిష్యత్తుపై ఆందోళన

నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి ప్రస్తుతం చాలా అధ్వానంగా ఉందని, నాయకత్వం ఇలాగే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల నాటికి కేడర్ పూర్తిగా నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కార్యకర్తల మనోవేదనను గుర్తించి, వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే రాజానగరంలో సైకిల్ జోరు తగ్గే అవకాశం కనిపిస్తోంది.

# మాజీ ఎమ్మెల్యే కోసూరికి మాతృవియోగం



**గంగవరం, పెన్ పవర్, మార్చి 20:** రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే కోసూరి కాశీ విశ్వనాథరెడ్డికి మాతృవియోగం సంభవించింది. ఆయన తల్లి కోసూరు మీరాబాయి అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మీరాబాయి చికిత్స పొందుతూ, స్వగ్రామమైన గంగవరం మండలం గౌరగుమ్మిలో శుక్రవారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల స్థానిక ప్రజలు, బంధుమిత్రులు సంతాపం వ్యక్తం చేశారు. మీరాబాయి అంత్యక్రియలు కుటుంబ సభ్యుల సమక్షంలో స్వగ్రామంలోనే నిర్వహించనున్నట్లు సమాచారం. రాజకీయ, సామాజిక వర్గాల ప్రముఖులు కోసూరి కాశీ విశ్వనాథరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక గండి పోశమ్మతల్లి జాతర ప్రారంభం

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి







**గంగవరం/ దేవీపట్నం, పెన్ పవర్, మార్చి 20:** గిరిజనుల ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలిచిన మాతృశ్రీ గండి పోశమ్మ తల్లి జాతర మహోత్సవాలు దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మార్చి 20 నుంచి 24 వరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జాతర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవికి ఆలయ కమిటీ సభ్యులు గిరిజన సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గిరిజన నృత్యాలు, గరగలాటలతో వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. గండి పోశమ్మ తల్లి ఆలయం అంతర్రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధి చెందినదని, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ఈ దేవాలయం ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రభావం ఉన్నప్పటికీ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యేకు ఘన సన్మానం**

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత నాయకుడు మఠం విజయ్ భాస్కర్‌లను దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ మర్యాదల ప్రకారం పట్టువస్త్రాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

**జాతరకు లక్ష రూపాయల విరాళం**

జాతర మహోత్సవాల నిర్వహణకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి రూ.1,00,000 విరాళం ప్రకటించారు. ఉత్సవాలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ .కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, వాడపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్, ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల చంటి బాబు, ప్రధాన కార్యదర్శి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబూరావు, జిల్లా విభాగం నాయకులు మరిశెట్ల వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చారపు రాయుడు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కారం రామన్నదొర, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, కుండ్ల చిన్న కొండారెడ్డి, గండి పోశమ్మ దేవస్థానం చైర్మన్ మలుగుల శ్రీనివాస రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు అడబాల వీరభద్రరావు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస కుమార్, ఐ - టీడీపి అధ్యక్షులు మద్దేటి అంజిరెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు శారపు రాంబాబు, కేశవరపు చంద్ర కుమార్, తెలుగు యువత కార్యదర్శి చింతల సుబ్బారావు, ఐ-టీడీపి కార్యదర్శి తాళ్లూరి కుటుంబ రెడ్డి, రేలంగి రాంబాబు, పాముగండి సర్పంచ్ కొంట్ల శివారెడ్డి, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి, బూత్ ఇంచార్జ్ పుట్టపల్లి మల్లేశ్వరరావు, కామిశెట్టి శ్రీను, ఈతల శివాజీ, సిద్ధా శ్రీనివాసరావు,ఆసుపత్రి డైరెక్టర్ కోసు అచ్చిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివ రామకృష్ణ, యాంద్ర ఆంజనేయులు, జోగి చిన్న కాసు,కాళ్ళ సత్య రాజు, ముచ్చు త్రిమూర్తులు, ఈరేటి బ్రహ్మాజీ, కోండ్ల బొజ్జిరెడ్డి, కందికొండ గౌరీశ్వరి, సోదే అరుణ, ఈరేటి సుజాత, పోతుల వాసు, డాక్టర్ వెంకటేశ్వరరావు, తాతాజీ, చిక్కాల భూరయ్య , రంప చోడవరం మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు రాజమహేంద్ర వరం రీజనల్ జాయింట్ కమిషనర్ వి.త్రినాధరావు, విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత , కాకినాడ డిప్యూటీ కమిషనర్ డీఎల్వీ రమేష్ బాబు, పోలవరం జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారిని కె. లక్ష్మీ సుధారాణి, తనిఖీదారు ఎస్ టి పి టి శ్రీనివాస్, గండి పోశమ్మ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి గండి వెంకటలక్ష్మి కుమార్, గండి పోశమ్మ దేవస్థానం చైర్మన్ మలుగులు శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు కె.సత్యనారాయణ, పి. వెంకటేశులు, కె. వెంకట రమా, సుబ్రహ్మణ్యం, ఎస్. వెంకటేశ్వరావు, కె.కళ్యాణి, పి.పెద సత్యనారాయణ, ఎన్.బేబీ, పి భాగ్యలక్ష్మి, ఎక్స్ అఫిషియో మెంబర్ ఎస్.బాలుదొర అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామ నవమి ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 20:**పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లోని శ్రీవిరాట్ విజయ ఆంజనేయస్వామి సహిత శ్రీకోదండరామాలయంలో నిర్వహించనున్న శ్రీరామ నవమి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళబొజ్జి రెడ్డి, స్థానిక శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి పాల్గొని ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పల్లాల రామిరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, శ్రీరామ నవమి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విజయదుర్గ శాంతి అమ్మవారికి ఖరీదైన వెండి కిరీటం బహుకరణ





**సీతానగరం, పెన్ పవర్, మార్చి 20** :మండలంలోని సింగవరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న విజయదుర్గ శాంతి అమ్మవారికి దాతలలైన పురుషోపట్నం గ్రామానికి చెందిన చెరుకూరి వీర్రాజు కుటుంబ సమేతంగా అమ్మవారికి ఖరీదైన వెండి కిరీటాన్ని లక్ష 50 వేల రూపాయలతో 500 గ్రాముల అమ్మవారికి కిరీటమును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అమ్మ సంకల్పం లేనిదే మానవ ప్రయత్నాలు విజయవంతం కావని తెలిపారు. తనవంతుగా అమ్మవారికి ఇలా కిరీటం ఇవ్వడం తన పూర్వజన్మ సుకృతముగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, వలవల రాజా , పెందుర్తి అచ్యుత రామారావు, మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్ రాజు, మట్ట కాపు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు..

- పౌరోహిత్యం మరియు అర్చకత్వ పెద్దలకు ఘన సన్మానం..





**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 20:** కోరుకొండ మండల శ్రీ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు పరస శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక హరే రామ చెలకలో ఉగాది పురస్కారాలు లో భాగంగా స్థానిక కపిలవాయి నమశ్శివాయ శర్మచే పంచాంగ శ్రవణం మరియు మండల నలుమూలల నుంచి పౌరోహిత్యం మరియు అర్చకత్వ విభాగంలో కొంతమంది పెద్దలకు ఘనంగా సన్మానం ప్రసాద వితరణ చేపట్టారు.. ఈ సందర్భంగా కపిలవాయి నమశ్శివాయ శర్మ మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సరంలో రాజు గురుడు అవ్వడం మూలంగా అన్ని రాశుల వారికి గురు బలం ఉంది. యజ్ఞ యాగాది క్రతువులు చెయ్యాలి లేదు అవకాశం లేని వారు చేసే వారికి సహకారం చెయ్యాలి అని శ్రీ శర్మ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దింటి విద్యాసాగర్, కాశీభొట్ల నరసింహమూర్తి , భగవాన్ శర్మ, రవీంద్ర, గణపతి,కార్యవర్గ సభ్యులు,సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన శిక్షలు

### జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 20** జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల అనధికార నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయం, గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శుక్రవారం తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎల్పీజీ సరఫరా వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని, అన్ని డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.

గృహ వినియోగ సిలిండర్ల దుర్వినియోగం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఈ చట్టాల ప్రకారం అక్రమాలకు పాల్పడిన వ్యక్తులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు సంస్థలపై కేసులు నమోదు చేసి సిలిండర్ల స్వాధీనం, లైసెన్సుల రద్దు, జరిమానాలు మరియు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారాలు ప్రభుత్వానికి ఉన్నాయని స్పష్టం చేశారు.

ఈ మేరకు 13-03-2026 నుండి ఇప్పటి వరకు నిర్వహించిన తనిఖీలలో గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన ఘటనలపై 39 కేసులు నమోదు చేసి, 108 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు మేఘా స్వరూప్ వెల్లడించారు. గోకవరం బాట్లింగ్ పాయింట్ వద్ద ప్రత్యేక పర్యవేక్షణ కోసం డిప్యూటీ కలెక్టర్‌ను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 52 గ్యాస్ ఏజెన్సీల వద్ద తహసీల్దార్లు, సహాయ సరఫరా అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షణ అధికారులుగా నియమితులై నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. డివిజన్ స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసి ఎల్పీజీ సరఫరా వ్యవస్థను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలోని అన్ని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. . గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజలు కూడా అక్రమాలపై సమాచారాన్ని అధికారులకు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు డెలివరీ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడరాదని జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి స్పష్టం చేశారు. సిలిండర్లను అధిక ధరలకు విక్రయించరాదని, వినియోగదారులకు తప్పనిసరిగా ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేయాలని, ఇతర ప్రాంతాలకు మళ్లింపు చేయరాదని సూచించారు.

## స్పృహ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా కార్పొరేట్ సంస్థల లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**గోకవరం పెన్ పవర్ మార్చి 20:-** నవభారత రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్.అంబేద్కర్ కృషితో లబ్ధిపొంది ఆయన ఆశయం తో పే బ్యాక్ టు సొసైటీ సాధన కొరకు ఏర్పడిన స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 2025-26 సం.లో 10వ తరగతి చదువుచు ప్రీ ఫైనల్ పరీక్షలో 500 మార్కులు పైగా సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సీ విద్యార్థులను ఇంటర్ రెసిడెన్షియల్ విధానంలో జె ఈ ఈ/ఐఐటీ, నీట్ విభాగాలలో చదివించుట కొరకు ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఇంటర్వ్యూ లలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు రెండు సంవత్సరముల ఫీజులు ట్రస్ట్ పూర్తిగా అందిస్తుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమాజిల్లా, తూర్పు గోదావరి, కాకినాడ , పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా లకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ సీ నిరుపేదలు అర్హులు. దరఖాస్తుతో పాటు విద్యార్థి ఆధార్ కార్డు, కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు మరియు ప్రస్తుతం జరుగుచున్న 10వ తరగతి ప్రీ ఫైనల్ మార్కుల జాబితా విధిగా జత చేయాలి. దరఖాస్తులకు చివరి తేదీ మార్చి 23 దరఖాస్తులు చేసుకోవాలి అని కోరారు. అదేవిధంగా ఏప్రిల్ 4వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. నిర్వాహకులకు 9959507507 మరియు 9394078228 లలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ట్రస్ట్ సభ్యులు కోరారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి చేయాలి

- డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర






**గంగవరం, పెన్ పవర్, మార్చి 20:**గంగవరం మండలంలోని స్వర్ణ గంగవరం, జడేరు గ్రామాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను నూరు శాతం పూర్తి చేయాలని సిబ్బందిని డిప్యూటీ ఎంపీడీవో (ఎస్‌జీఎస్‌డబ్ల్యూ) కె. గోపన్న దొర ఆదేశించారు. బంగారు కుటుంబాల మార్గదర్శకుల సర్వేను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జడేరు గ్రామంలో 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేసుకోవచ్చని వివరించారు. అనంతరం ఎస్ డబ్ల్యు పి సి షెడ్డును సందర్శించిన గోపన్న దొర, తడి మరియు పొడి చెత్తను వేరు చేసి సక్రమంగా నిర్వహించాలని, తడి చెత్తతో వర్మి కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆదాయ వనరులు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం పంచాయతీ కార్యదర్శి ఎస్. రాజ్ కుమార్, జడేరు పంచాయతీ కార్యదర్శి పి. సత్య అపర్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం




**గంగవరం, పెన్ పవర్, మార్చి20:**పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం ఆముదాలబంద పంచాయితీ పరిధిలోని కుసుమరాయి గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. లోతట్టు గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్‌కు చెందిన శ్రీకాంత్, కందుల సాయి, కుంజం రామకృష్ణ దొర సమన్వయంతో నిర్వహించారు. కుసుమరాయి గ్రామంలో ఎక్స్ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించబడింది.

ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ శిబిరంలో గ్రామ పెద్దలు సారపు కామరాజు దొర, సారపు తమ్మన్న దొర, డాక్టర్ ప్రసాద్, జి.ఎన్ఎం చిట్టి, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశా వర్కర్ ఎస్. మంగయమ్మతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి -సీఐ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 20 ;** ప్రాణ రక్షణ కోసం ద్విచక్ర వాహనలు నడిపే ప్రతి ఒక్కరు ప్రతిరోజు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జీలుగుమిల్లి సీఐ బి వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై హెల్మెట్ల పై ఎస్సై వి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. వారు సూచనల మేరకు పలువురు వాహనాదారులు అక్కడికక్కడే హెల్మెట్లను కొనుగోలు చేయించారు. మీ తోటి వాహనాదారులకు కూడా హెల్మెట్లు ధరించాలని చెప్పాలని వారు సూచించారు.

